## గతంలో కరెంట్‌తో ఇబ్బందులు పడ్డాం..



బచ్చన్నపేట, నవంబర్ 23 : ఒకనాడు కాంగ్రెస్ హయాంలో వచ్చీరాని కరెంటుతో ఎన్నో బాధలు పడ్డం. అవన్నీ గుర్తుకు వస్తే గుండె జల్లుమంటది. రాత్రి వేళల్లో చిమ్మని చీకట్లో బాయి కాడికి పోవాలంటే ఎంతో భయం ఉండేది. లో వోల్టేజీ కరెంటుతో మోటర్లు కాలిపోయేది. స్టార్టర్లకు పుల్లలు పెట్టి తలకాయ కాడ స్టార్టర్లు పెట్టుకునే వాళ్లం. చీకట్ల బాయి కాడ పడుకుంటే పురుగు, పూచి కరిచి ఎంతో మంది చనిపోయారు. 10హెచ్‌పీ మోటర్లు పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు లోడ్ అపుతాయా.. నీళ్లు ఒకేసారి గుంజి పడేస్తది. మల్ల దానికి పెట్టుబడి ఎక్కువే. రైతుకు నష్టం చేసే కాంగ్రెస్ సర్కారు మాకెందుకు. మా గురించి ఆలోచించే కేసీఆర్ సారే మాక్కావాలి. కాంగ్రెస్ వస్తే మన బతుకులు ఆగమే..

*- పాకాల భిక్షపతి, ఆలింపూర్, బచ్చన్నపేట మండలం*

## 'ధరణి'తో ఇబ్బందులు తొలగాయి



జనగామ చౌరస్తా, నవంబర్ 23 : గతంలో భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేది. కొత్తగా 'ధరణి' వచ్చాక రిజిస్ట్రేషన్ కోసం ఇంట్లో ఉండే ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకునే అవకాశం కలిగింది. అంతేగాకుండా మనకు నచ్చిన రోజు, నచ్చిన ముహూర్తానికి మ్యుటేషన్ చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించింది. చాలా మంది వాళ్లకు బాగా కలిసి వస్తుందని అనుకున్న 'లక్కీ డే'న రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. దీంతో మనం బ్రోకర్లను పట్టుకునే పని లేకుండా డబ్బు ఆదా కావడంతోపాటు సమయం కూడా కలిసి వస్తుంది. దీంతో రైతులు సంతోషంగా ఉన్నారు. తమ భూమిపై పూర్తి నమ్మకంతో ఉన్నారు.

*- శివరాత్రి ఆంజనేయులు, వ్యాపారి, పసరమడ్ల*



# 'కొమ్మూరి'కి మతి భ్రమించింది..

- జనగామ నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు.
- నీ అక్రమాలను అడ్డుకుని గుణపాఠం చెబుతారు
- దమ్ముంటే ప్రజలకు సేవచేయడంలో పోటీపడు
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి హితవు



కొడవటూరులో ట్రాక్టర్‌పై ప్రచారం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, నవంబర్ 23 : జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డికి మతి భ్రమించిందని, ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఆయన వెంటనే డాక్టర్‌కు చూపించుకోవాలని జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని బసిరెడ్డిపల్లి, కొడవటూరు, కేశిరెడ్డిపల్లి, బోనకొల్లూరు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రచార సభల్లో పల్లా మాట్లాడుతూ మహిళలు మంచి మనసుతో దీవెనలు ఇస్తున్నారన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి అతడి కుమారుడు 2004 నుంచి నియోజకవర్గాన్ని దోచుకోవడం ప్రారంభించారని తెలిపారు. చేర్యాలను మొత్తం లూటీ చేశారని, ఇప్పుడు జనగామపై పడ్డారని అన్నారు. జనగామ ప్రజలు చాలా చైతన్యవంతులని, వారి వద్ద వీళ్ల పప్పులు ఉడకవన్నారు. అభ్యర్థితోపాటు ఇద్దరు కుమారులు రోజూ అసత్య మాటలు మాట్లాడుతూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. చేర్యాలలో రూ.300కోట్ల విలువ చేసే భూములను వెంచర్లుగా చేసి ఎస్సీ, ఎస్టీ రైతుల నుంచి జీపీఏ చేయించుకున్నారని ఆరోపించారు. వారందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఆయన, ఆయన కుమారులు చేసిన అక్రమాలన్నీ బయట పెడ్తామన్నారు. ప్రతి ఎకరం ఎలా కొన్నారో.. పర్మిషన్ లేకుండా ఇల్లు ఎలా కట్టావో.. పది శాతం భూములను రిజిస్ట్రేషన్ చేయకుండా ఎలా ప్లాట్లు చేశావో.. త్వరలోనే బయట పెడ్తామన్నారు. సమస్యల పరిష్కారంలో, సేవ చేయడంలో పోటీ పడాలే తప్పా ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రచారం పూర్తి అయిందని, ఇంకా మూడు గ్రామాలు మిగిలి ఉన్నాయని వెల్లడించారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మా గ్రామాలకు ఇవి కావాలని అడుగడం సంతోషంగా ఉందన్నారు. తనను గెలిపించిన నెల రోజుల్లోనే వాటిని దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఎంతో చేసిందన్నారు. చేయాల్సింది ఇంకా మిగిలి ఉందన్నారు. దాని కోసం మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కొడవటూరుకు, బచ్చన్నపేటకు సీఎం కేసీఆర్‌ను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. గుడి చెరువును కేసీఆర్‌కు చూపిస్తానని చెప్పారు. బచ్చన్నపేట అంటే కేసీఆర్‌కు అమితమైన ప్రేమ అన్నారు. సిద్ధులగుట్టను కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చారు. తన సొంత డబ్బులతో గ్రామాలకు వైకుంఠరథం, ఓపెన్‌జిమ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. అర్హులందరికీ పింఛన్లు ఇప్పిస్తానన్నారు. నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ ఆశీస్సులతో దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానన్నారు. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మితే నట్టేట మునిగినట్టే అన్నారు. సొంత డబ్బులతో పెద్దమ్మ తల్లి గుడి ప్రహరీ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు గంగం సతీశ్‌రెడ్డి, నీల శైలజారమేశ్, మల్లవరం దివ్య, కర్ణాల వేణుగోపాల్, అయిలుమల్లయ్య, శ్రీనివాస్, ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షుడు కనుకయ్య, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, వైస్‌చైర్మన్ రాధ, నాయకులు బాల్‌రెడ్డి, మల్లారెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, షబ్బీర్, జావీద్, కైసర్, కరుణాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, కరికె కరుణాకర్, మినలాపురం కనుకయ్య, కరికె కరుణాకర్, శ్రీనివాస్, నీల శ్రీనివాస్, మల్లం రాజమల్లయ్య, అత్కూరి కనుకయ్య, గూడ శ్రీనివాస్‌రెడ్డి, నీల మురళి, మల్లం శ్రీశైలం, చెట్టె రాములు, పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్, బీజేపీల నుంచి ఐదు వందల మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. చేర్యాల నుంచి సీపీఎం నేతలు బీఆర్‌ఎస్‌లో పల్లా సమక్షంలో చేరారు.

## కొన్నె టు కొడవటూరుకు పాదయాత్ర

### పల్లా గెలువాలని సిద్ధేశ్వరుడికి మొక్కులు



పూజలు చేస్తున్న నాయకులు

బచ్చన్నపేట, నవంబర్ 23 : పల్లా రాజేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిచేలా దీవించు సిద్ధేశ్వరా అంటూ కొన్నె గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు వేడుకున్నా రు. గురువారం కొన్నె నుంచి కొడవటూరు వరకు పాదయాత్రగా వచ్చారు. సిద్ధేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించు స్వామి అంటూ మొక్కులు చెల్లించారు. మూడోసారి సీఎంగా కేసీఆర్ కావాలని వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కొప్పురపు సిద్ధారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్, నాయకులు శివకుమార్, ఆంజనేయులు, సిద్ధిరాములు, ఆగయ్య, ఉమెంతల మల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, రంజిత్, శ్రీకాంత్, రాకేశ్, సురేశ్, కృష్ణారెడ్డి, లింగారెడ్డి, కృష్ణ, భరత్‌కుమార్, భిక్షపతి, సంపత్, రామాంజనేయులు, క్రాంతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్..

బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్ మాజీ సర్పంచ్ బండకింది శింగరయ్యగౌడ్, ఆయన సతీమణి, మాజీ సర్పంచ్ బండకింద భాగ్యలక్ష్మి సహా పలువురు గురువారం కాంగ్రెస్ పార్టీ నుంచి పల్లా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పల్లా గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారు అనసూర్య, బొల్లారం శ్రీను, రాజయ్య ఉన్నారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ కీసర లక్ష్మీబాగులు పాల్గొన్నారు. కేశిరెడ్డిపల్లిలో వందమంది కాంగ్రెస్, బీజేపీల నుంచి పల్లా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

### బాధిత కుటుంబానికి పల్లా పరామర్శ

బచ్చన్నపేట : లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ పిడుగు ఎల్లస్వామి మృతి చెందాడు. జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం ఎల్లస్వామి మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. కాగా, ప్రభుత్వ పరంగా ఎంపీడీవో రఘురామకృష్ణ ఆదేశాల మేరకు ఎల్లస్వామి అంత్యక్రియలకు బండనాగారం పంచాయతీ కార్యదర్శి భరత్ రూ.10వేలు అందించారు.

## 'రేవంత్‌రెడ్డి గిరిజన జాతికి క్షమాపణ చెప్పాలి'

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : నారాయణఖేడ్ కాంగ్రెస్ సభలో సేవాలాల్ మహరాజ్ చిత్రపటం బహూకరిస్తుండగా తోసేసిన టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెంటనే గిరిజన జాతి బిడ్డలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సీట్ల కేటాయింపు విషయంలో లంబాడీల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా పాలకుర్తి సభలో గిరిజన కార్యకర్తలు సెల్ఫీ కోసం వస్తే వారిని కాళ్లతో తన్ని అవమానించిన నీచ చరిత్ర రేవంత్‌రెడ్డిది అని అన్నారు.

## కాంగ్రెస్ ఎంపీటీసీ బీఆర్‌ఎస్‌లో చేరిక



పల్లా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న చౌడారం ఎంపీటీసీ మహేశ్వరీశ్రీనివాస్

జనగామ రూరల్, నవంబర్ 23 : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు నచ్చి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పల్లా క్యాంపు కార్యాలయంలో మండలంలోని చౌడారం–మరిగడి కాంగ్రెస్ ఎంపీటీసీ సలేంద్ర మహేశ్వరీశ్రీనివాస్ ఆధ్వర్యంలో 20మంది కాంగ్రెస్ కార్యకర్తలు పల్లా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల కళింగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ధర్మా సంతోష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, చీటకోడూర్, చౌడారం సర్పంచులు కొత్త దీపక్‌రెడ్డి, ముక్క రాజయ్య, మాజీ సర్పంచ్ సతేంద్ర కొమురయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ఒంటెరు శ్రీనివాసరెడ్డి, కొన్నె మహేందర్‌రెడ్డి, మునిగే పరశురాములు, ప్రవీణ్ పాల్గొన్నారు.


# పట్టణంలో హోరెత్తుతున్న ప్రచారం

- గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు
- 'పల్లా'కు భారీ మెజార్టీయే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకులు

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని 30వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు తాళ్ల సురేశ్‌రెడ్డి, మల్లవరం అరవింద్‌రెడ్డి, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మాయాదగిరిరెడ్డి, పగిడిపాటి సుధాసుగుణాకర్‌రాజు, వాంకుడోత్ అనిత, దేవరాయ నాగరాజు, నీల శ్రీజ, పాక రమ, గుర్రం భూలక్ష్మీనాగరాజు, మల్లిగారి చంద్రకళారాజు, పేర్ని స్వరూప, మారబోయిన పాండు, జూకంటి లక్ష్మి, కర్రె శ్రీనివాస్, బాల్దె కమలమ్మ, సమద్, ముస్త్యాల దయాకర్, బొట్ల శ్రీనివాస్‌తో ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి నేతృత్వంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. 2వ వార్డు సర్కస్ కాలనీలో కౌన్సిలర్ వాంకుడోత్ అనిత ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం కేసీఆర్‌ను మూడో సారి సీఎం చేయాలని కోరారు. జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సేవెల్లి మధుసూదన్, మాజీ కౌన్సిలర్ గజ్జెల నర్సిరెడ్డి, పాస్టర్ మోడి పాల్‌రాజ్, నాయకులు చింతల మహేశ్, సాయిలు, శైలాశ్ పాల్గొన్నారు.

### అందరి చూపు బీఆర్‌ఎస్ వైపు..

తరిగొప్పుల : అందరి చూపు బీఆర్‌ఎస్ పార్టీ వైపేనని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో పాల్గొన్న జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ దామెర ప్రభుదాస్, జిల్లా నాయకులు జొన్నగోని సుదర్శన్ గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్యా జూంలాల్ నాయక్, తుపాకుల మంగ, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనగామ 2వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ వాంకుడోత్ అనిత